PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

మంగళవారం 29-09-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :119 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

## మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారు

### సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలి సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రతిదిన్ మీడియా నెట్వర్క్ , అస్సాం ఆధ్వర్యంలో నిర్వహించిన ది కాంక్లేవ్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నాణ్యమైన విద్య, న్యూట్రిషన్ ఆహారం అందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారని చెప్పారు.
చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యత అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వివరించారు. 12 వ తరగతి తర్వాత స్కిల్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి
ఆనంద్ మహీంద్రా ను బోర్డ్ చైర్మన్ గా నియమించాం అని ఆయన తెలిపారు.

పేజి 2లో ▶




# రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

### విత్తనాల లభ్యత, సహజ వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంలో రాష్ట్ర పురోగతిని వివరించిన అధికారులు




2లో

రబీ 2026--27 సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా ఎన్‌ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సెప్టెంబర్ 28- 29 తేదీల్లో నిర్వహిస్తున్న రబీ 2026 జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రగతిని వివరించారు.

# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

### ప్రతి జిల్లాలో70 రెవెన్యూ గ్రామాలతో తొలి దశ సర్వే

- నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే
- దశాబ్దాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ భారతి లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్ధేశం ప్రకారం భూసమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని త్వరలో మరికొన్నింటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గారు వివరించారు

పేజి 2లో ▶

# సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి: మంత్రి ఉత్తమ్



సూర్యాపేట: కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టం లేని వారి ఓట్లను తొలగిస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సీఈసీ ద్వారా ఓటరు జాబితాను ప్రభావితం చేస్తున్నారని విమర్శించారు.
సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. “ రాష్ట్రాల్లో ఓట్లు తొలగించి భాజపా అధికారంలోకి వస్తోంది. తొలగించిన ఓట్లు చేర్చే అవకాశం లేకుండా కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో 30శాతం ఓట్లు ప్రభావితం అవుతున్నాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి.
దేశంలో సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. సీఈసీని తొలగించేంత వరకు రాహుల్ నాయత్వంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఎన్ని కుట్రలు చేసినా.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం” అని ఉత్తమ్ అన్నారు.

పేజి 2లో ▶

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు

- రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ
- నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,



2లో

# భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం



భారత కోస్ట్‌గార్డ్ సమయస్ఫూర్తితో సముద్రంలో భారీ ప్రమాదం తప్పింది. ఒకవైపు ఇంజిన్ వైఫల్యం, మరోవైపు లీకేజీ కారణంగా బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు చేరడంతో సముద్రంలో అస్థిరంగా మారిన ఓ విదేశీ నౌకను నీటమునగకుండా కాపాడింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 37 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
ఐసీజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ సీగల్ 9 అనే నౌక 23 మంది సిబ్బంది, 9,000 మెట్రిక్ టన్నుల పామాయిల్ లోడ్‌తో ఒడిశాకు వస్తోంది. అయితే.. ఆదివారం ప్రధాన ఇంజిన్ ఫెయిలయ్యింది. దీనికి తోడు బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు వేగంగా ప్రవేశించడంతో.. నౌక ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయింది.

పేజి 2లో ▶

# బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివైతే.. పోలీసుల పహారా ఎందుకు?: కేటీఆర్



- బహదూర్‌గూడ భూములపై కేటీఆర్ ప్రశ్న
- ప్రభుత్వ భూములైతే పోలీసుల పహారా ఎందుకు?
- బుల్లెట్ ట్రైన్‌తో రైతుల భూముల సేకరణ
- పేదల భూములు తీసుకుంటే ఊరుకునేది లేదు
- రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం
- ఫార్మాసిటీ భూములు రైతులకు ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్: బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివే అయితే.. పోలీసుల పహారా ఎందుకని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా బహదూర్‌గూడకు చెందిన రైతులతో తెలంగాణ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయే రైతులతో మాట్లాడారు.“బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చిఉంటే.. 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. ఇందిరమ్మ రాజ్యం అంటే.. పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవడమా? బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనడం.. అమ్మడమే.. రేవంత్‌రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?” అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి: సుప్రీం కోర్టు



సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది.
అకస్మాత్తుగా సీబీఎస్ఈ (జదీూజు) భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను సంప్రదించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
29-09-2026

# సంపాదకీయం

## మంచి కథకు మర్మమేది?



నేటి యువ కథకులు చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కథా శిల్పం. అద్భుతమైన సామాజిక ఇతివృత్తం తీసుకున్నప్పటికీ, దానిని కళాఖండంగా మలచడంలో తరచుగా తడబడుతున్నారు. దీనికి మూల కారణం కథకు, కథనానికి మధ్య ఉన్న తాత్విక వ్యత్యాసాన్ని సరిగ్గా పట్టుకోలేకపోవడమే.

చాలామంది వర్ధమాన రచయితలు కథ, కథనం రెండూ ఒకటే అనుకుంటారు. కానీ సాహిత్య సిద్ధాంతాల ప్రకారం ఈ రెండింటికి మధ్య చాలా సూక్ష్మమైన, స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఆంగ్ల నవలా రచయిత, విమర్శకుడు ఇ.ఎమ్. ఫోర్స్టర్ తన గ్రంథం 'ూాంజూవఙ్ం శీట్ ష్త్రవ చీశీజవశ్రీ'లో ఈ రెంటి గురించి ఒక మంచి నిర్వచనం ఇస్తాడు: 'రాజు చనిపోయాడు, ఆ తర్వాత రాణి చనిపోయింది' అనడంలో కేవలం కాలక్రమం మాత్రమే ఉంది. ఇది ఒకదాని తర్వాత ఒకటి జరిగిన సంఘటనల సమాహారం. దీనిని ఫోర్స్టర్ 'కథ' అంటాడు. 'రాజు చనిపోయాడు, ఆ వియోగాన్ని తట్టుకోలేక గుండె పగిలి రాణి చనిపోయింది' అన్నప్పుడు అక్కడ కార్య--కారణ సంబంధం ఉంది. ఫోర్స్టర్ దీనిని 'కథనం' అన్నాడు.

అనగా, కథ అనేది భౌతికంగా జరిగే సంఘటనల సమూహం అయితే, కథనం అనేది ఆ సంఘటనల వల్ల పాత్రల అంతరంగంలో వచ్చే భావోద్వేగ, మానసిక పరిణామాల క్రమం. కథలో పాఠకుడు 'తర్వాత ఏమవుతుంది?' అని ఆత్రపడితే, కథనంలో 'ఎందుకిలా జరిగింది? ఆ పాత్ర మానసిక స్థితి ఏమవుతుంది?' అని ఆలోచిస్తాడు. తెలుగు కథా సాహిత్యంలో ఈ శిల్పాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించిన ఒక కథ పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన'. ఒక రైలు ప్రయాణం, గాలివాన, ఒక పెద్దమనిషి ఒక బిచ్చగత్తెతో రాత్రి గడపడం, ఉదయానికి ఆమె చనిపోవడం అనేది కేవలం పైకి కనిపించే కథ. కానీ ఆ పెద్దమనిషి అహంకారమూ, హోదా పట్ల అతనికి ఉన్న గర్వమూ ప్రకృతి సృష్టించిన భీభత్సం ముందు ఎలా తుడిచిపెట్టుకు పోయాయి, ఒక అనామక బిచ్చగత్తె చావు అతనిలో ఎలాంటి తాత్విక శూన్యాన్ని సృష్టించిందీ అన్నది అసలు కథనం. ఆ పాత్రలోని మానసిక పతనమే ఈ కథను విశ్వస్థాయికి తీసుకు వెళ్లింది. రచయితలు కేవలం సంఘటనల మీద కాకుండా, ఆ సంఘటనలు పాత్రల మీద చూపే మానసిక ప్రభావం మీద కూడా దృష్టి పెట్టాలి.

కథ ప్రారంభం పాఠకుడిని కథలోకి లాగే అయస్కాంతం లాంటిది. పాత తరంలో వలె వాతావరణ వర్ణనలతో, పాత్రల పరిచయాలతో కథ మొదలుపెడితే చదివే ఓపిక ఆధునిక యంత్ర యుగంలో క్షణక్షణానికీ మారుతున్న సమాజంలోని పాఠకుడికి లేదు. అతడిని మొదటి వాక్యంలోనే ఉలిక్కిపడేలా చేయాలి. ఈ టెక్నిక్‌ను ప్రపంచ సాహిత్యంలో 'ఇన్ మీడియా రేస్' (×అ వీవసఱఖ =వం) అంటారు. లాటిన్ భాషలో దీని అర్థం 'సంఘటనల మధ్యలో,' అని. పాత్రల గతాన్ని, వాతావరణాన్ని పేజీల కొద్దీ వర్ణించకుండా, నేరుగా సంఘర్షణ జరుగుతున్న ఒక ఉత్కంఠభరితమైన సన్నివేశంతో కథను మొదలుపెట్టి, నేపథ్యాన్ని నెమ్మదిగా ఫ్లాష్‌బ్యాక్‌ల ద్వారా కథనంలో ఇచ్చుకుంటూ పోవాలి. తెలుగులో ఈ శిల్పాన్ని సమర్థవంతంగా ప్రయోగించిన దిట్ట రాచకొండ విశ్వనాథశాస్త్రి. చట్టం, న్యాయస్థానాలు సామాన్యుడిని ఎలా వేధిస్తాయో చెప్పే ఆయన కథలు ఒక పెద్ద ఏక్షన్ దృశ్యంతోనో, తీవ్రమైన వాగ్వాదంతోనో పిడుగుపాటులా మొదలవుతాయి. కొడవటిగంటి కుటుంబరావు కథల ప్రారంభాలు కూడా పదునుగా ఉంటాయి. ఒక వస్తువు తాకట్టు పెట్టడం లాంటి మధ్యతరగతి జీవితాల్లోని ఆర్థిక ఇబ్బందులతోనో, లేక పోస్ట్‌మెన్ తెచ్చిన ఉత్తరం తేవడం తోనో మొదలవుతాయి. పాత్రల మామూలు దినచర్యను తలకిందులు చేసే ఈ ఉత్ప్రేరకం ఎంత బలంగా ఉంటే కథనం అంత వేగంగా పరిగెడుతుంది. కథనంలో మానసిక సంఘర్షణను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన రచయితలలో చలం అగ్రగణ్యుడు. సామాజిక తిరుగుబాటుదారుడిగానే గాక, ఆధునిక తెలుగు కథకు మానసిక విశ్లేషణ అనే ఆయుధాన్ని అందించిన అద్భుతమైన కథా శిల్పి ఆయన. చలం కథల్లోని ప్లాట్ భౌతిక సంఘటనల చుట్టూ తిరగదు, ఆయన కథల్లో యుద్ధమంతా మనిషి మెదడులో, ముఖ్యంగా స్త్రీ అంతరంగంలో జరుగుతుంది. పితృస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసిన నకిలీ నైతికతకు, స్త్రీ సహజమైన శరీర, మానసిక అవసరాలకు మధ్య జరిగే ఘర్షణే ఆయన చాలా రచనల్లోని ప్లాట్. 'ఓ పువ్వు పూసింది' లాంటి కథల్లో ఉత్ప్రేరకం ఏమిటి? ఒక పల్లెటూరి వాతావరణంలో, తనలో మొగ్గతొడుగుతున్న యవ్వనాన్ని ఆ పాత్ర అర్థం చేసుకోవడం. ఇక్కడ పోరాటం అంతా సమాజం గీసిన గీతకు, ఆమెలో రగులుతున్న స్వేచ్ఛాకాంక్షకు మధ్యనే. కథనంలో మలుపులు భౌతికం కావు, మానసికం. వివాహ వ్యవస్థ వెనుక బానిసత్వాన్ని చలం అత్యంత పదునైన సంభాషణల ద్వారా ఆవిష్కరించారు. చలం రాసిన 'భార్య' కథలో కూడా పాత్రలు మాట్లాడుకునే మాటల్లో కన్నా, వాళ్ల మౌనంలో, వాళ్ల ప్రవర్తనలో దాగి ఉన్న సబ్‌టెక్స్ట్ బలంగా ఉంటుంది. భర్తకు భార్య మీద ఉన్నది ప్రేమా లేక యాజమాన్య హక్కా అన్న ప్రశ్నను పాఠకుడి ముందు విసురుతాడు చలం. కథనంలో విలన్ బయట ఎక్కడో కత్తులు పట్టుకుని ఉండడు, వ్యవస్థ రూపంలో, సాంప్రదాయం పేరుతో పాత్రల మనసుల్లోనే తిష్ట వేసుకుని ఉంటాడు. పాత్ర తనలోని భయాన్ని జయించి, ఆ అదృశ్య విలన్‌పై తిరుగుబాటు చేయడమే చలం కథాశిల్పపు పరాకాష్ఠ.

కథ ముందుకు సాగాలంటే సంభాషణలు కేవలం సమాచారాన్ని ఇచ్చేవిగా గాక, పాత్ర సామాజిక నేపథ్యాన్ని వెల్లడి చేసేవై ఉండాలి. సింగమనేని నారాయణ, మధురాంతకం రాజారాంల రాయలసీమ కథల్లోని పాత్రల భాష వాళ్ల మట్టి వాసనను మోసుకొస్తుంది. రాయలసీమ కరువు, రైతుల బతుకుపోరాటం వాళ్ల సంభాషణల్లోని వెటకారంలో కనిపిస్తుంది. వాళ్లు ఎదుటివాళ్లతో మాట్లాడుతున్నట్లే ఉంటూనే తమ ఖర్మను తాము తిట్టుకుంటారు. అలాగే కాళీపట్నం రామారావు కథ 'యజ్ఞం'లో అప్పలరాముడు మాట్లాడే మాటల్లో ఒక జీతగాడి నిస్సహాయత ఎంత ఉందో, గోపన్న మాటల్లో దొరల వ్యవస్థ మీద ఒక అగ్నిపర్వతం బద్దలయ్యే సూచన అంత బలంగా ఉంటుంది. సంభాషణల్లో ఎప్పుడూ ఒక వాగ్వాదం లేదా వైరుధ్యం ఉండాలి. ఇద్దరు పాత్రలు ఒకరితో ఒకరు ఎప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటే అక్కడ నాటకీయత చనిపోతుంది.

అద్భుతమైన కథకుడు పాఠకుడి మెదడును శాసించగలడు. రచయిత సృష్టించే ప్రతి మలుపు, ప్రతి ఉత్కంఠ పాఠకుడి శరీరంలో కొన్ని రసాయన మార్పులను తీసుకురాగలదు. కథ ప్రారంభంలో సమస్య ఎదురవగానే పాఠకుడిలో పుట్టే ఆందోళన, పాత్ర కష్టాలు పడుతున్నప్పుడు పుట్టే సహానుభూతి, కథ చివర్లో సమస్య పరిష్కారమైనప్పుడు కలిగే తాత్విక ప్రశాంతత -- ఈ మూడింటిని బ్యాలెన్స్ చేయడమే గొప్ప రచయిత లక్షణం.

పాఠకుడు ఎక్కడ బోర్ ఫీల్ అవుతాడో రచయితకు తెలియాలి. ఉదాహరణకు, రచయిత కథలో పాత్రల బాధను చెప్పడానికి సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తే పాఠకుడు విసుక్కుంటాడు. అదే ఆ పాత్ర నిశ్శబ్దంగా రాత్రి పూట ఎవరికీ కనపడకుండా కన్నీళ్లు తుడుచుకుంటున్న దృశ్యాన్ని ఒక వాక్యంలో చూపిస్తే, పాఠకుడు కదిలిపోతాడు. దీన్నే సిద్ధాంతపరంగా 'చూపించు, చెప్పొద్దు' అంటారు.

పాత్రకు ఒక బాహ్య లక్ష్యం ఉండొచ్చు. ఉదాహరణకు, ఒక అప్పు తీర్చడమో లేదా ఒక ఉద్యోగం సాధించడమో. కానీ కథనం ముగిసేసరికి, ఆ భౌతికమైన లక్ష్యం కంటే ముఖ్యమైన ఒక అంతర్గత అవసరాన్ని (ప్రేమ, ఆత్మగౌరవం లాంటివి) పాత్ర సాధించుకుంటుంది. ఇదే కథకు ఆత్మ.

ఔత్సాహిక సృజనకారులు, యువ రచయితలు ఈ నైపుణ్యాలను ఔపోసన పట్టాలి. కథ అనేది ఒక నిర్మాణ కళ. దానికి పునాదులు, గోడలు, అలంకరణ అన్నీ సరైన పాళ్లలో ఉండాలి. 'ఇన్ మీడియా రేస్' టెక్నిక్‌తో కథను వేగంగా ప్రారంభించి, బలమైన ప్రేరేపిత సంఘటనతో కథనాన్ని ఉరుకులు పెట్టించి, పాత్రల అంతర్గత, బాహ్య సంఘర్షణలతో ఉత్కంఠ రేపి, ఒక దార్శనికమైన ముగింపును ఇవ్వగలిగితే... ఆ కథ కాల పరీక్షను నిలిచి గెలుస్తుంది.

జీవితాన్ని ఎంత లోతుగా పరిశీలిస్తామో, కథా శిల్పం అంత పదును దేలుతుంది. సంఘటనల వెనుక ఉన్న కార్య కారణ సంబంధాలను విశ్లేషించే దృక్పథం, పాత్రల అంతరంగాన్ని ఆవిష్కరించే మనస్తత్వ విశ్లేషణ, పాఠకుడిని కట్టిపడేసే కథా వక్రరేఖ -- ఈ మూడూ సమపాళ్లలో కలిసినప్పుడు తెలుగు కథ ఖండాంతరాలు దాటి విశ్వసాహిత్య వేదిక మీద సగర్వంగా నిలబడుతుంది. రచయితలు కేవలం అక్షరాలను పేర్చే కార్మికులు కాదు, వారు సమాజపు అంతరంగాన్ని శోధించే దార్శనికులు!

## భూసమస్య పరిష్కారానికి

# రీసర్వే ఏకైక మార్గం

మొదటిపేజీ తరువాయి

వనపర్తిలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , హౌసింగ్ అంశాలపై సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు,అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

భూ భారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తునసమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు.

అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియో-కోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

### ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదు

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. "ఊరు గుడిసె లేని రాష్ట్రం" చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, ఐఏఎస్; వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి; ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, ఐఏఎస్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిర--వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది.

### పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం

రబీ 2026--27లో పప్పుధాన్యాల సాగును సుమారు లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల ధృవీకరించిన విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును చెరో 5 శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు. జాతీయ వంటనూనెల మిషన్--నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు. రబీ 2026--27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

సహజ వ్యవసాయం,
వాతావరణ అనుకూలతకు ప్రాధాన్యం

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026--27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పించే దిశగా రాష్ట్రంలో 617 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటయ్యాయని తెలిపారు. మద్దతు ధర సేకరణలో పీఏసీఎస్‌లతో సమానంగా ఎఫ్‌పీఓలకు అవకాశం కల్పిస్తూ జీవో ఆర్టీ నం.390 జారీ చేసినట్లు వివరించారు.

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఎంపికైనట్లు సదస్సు దృష్టికి తీసుకువచ్చారు.

### డిజిటల్ వ్యవసాయంలో కీలక పురోగతి

డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా అధికారులు వివరించారు. రైతు రిజిస్ట్రీలో ఇప్పటివరకు 52.33 లక్షల రైతు ఐడీలు, అంటే 89 శాతం నమోదు పూర్తయిందని, 1.51 కోట్ల భూ కమతాలను రైతు రిజిస్ట్రీతో అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన ప్రక్రియను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎరువుల సరఫరా, విక్రయాల పర్యవేక్షణలో పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన ఫెర్టిలైజర్ సేల్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను సెప్టెంబర్ 2 నాటికి రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాల్లో అమలు చేసినట్లు తెలిపారు. గోవా తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు.

రబీ 2026--27 డిజిటల్ పంటల సర్వేను 10,460 గ్రామాల్లో చేపట్టి, 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### రైతులకు రుణ సౌకర్యం, కేంద్ర సహకారంపై దృష్టి

రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) సంతృప్తీకరణ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవస్థలు, విత్తన భద్రత, సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాల్లో సాధించిన పురోగతిని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వాన్ని కేంద్రం నుంచి కోరినట్లు అధికారులు వెల్లడించారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని, టాటా గ్రూప్స్ తో ఒప్పందం చేసుకుని ఏటీసీలో శిక్షణ అందిస్తున్నాం

వివరించారు. భవిష్యత్ లో బ్లూకాలర్ జాబ్స్ కు ఎక్కువ డిమాండ్ ఉంటుందని తెలిపారు. జపాన్, జర్మనీ, సౌత్ కొరియాలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకే జర్మనీ, జపనీస్ భాషలను నేర్చుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చు అని రేవంత్ అన్నారు. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని గుర్తు చేశారు. కానీ ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు.

రీజనల్ రింగ్ రోడ్డుకు టెండర్లు పిలిచే సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందన్నారు. ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు.. ఇది గుజరాత్ వర్సెస్ మొత్తం దేశం అన్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉత్తర్ ప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ... నిధులు మాత్రం గుజరాత్ కు తరలించుకు వెళుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో జనాభాప్రాతిపదికన సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ మేలు జరుగుతుంది. చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేం హరహర మహాదేవ్ అని అంటే బీజేపీకి నచ్చడంలేదని, వారు జై శ్రీరామ్ అనడానికే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.

మేం పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని తెలిపారు. పేదల ఓటు హక్కును తొలగించడానికే సర్ ను తీసుకొచ్చారు. బ్రిటిషర్స్ సైమన్ కమిషన్ తీసుకొచ్చినట్లుగా మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్నారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయి? అని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం అన్నారు. మొత్తం దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని వివరించారు.

మొత్తం అధికారాలు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు ఇచ్చారని.. మరి బి ఎల్ఏ, బీఎల్వో లు లు, కలెక్టర్స్ ఎందుకు అని ప్రశ్నించారు. సైమన్ గో బ్యాక్ అని నినదించి దేశమంతా ఏకమైనట్లు.. సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావలసిన సమయం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే (డీబీటీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు ?450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

### 60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

### నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు ?18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. అత్యవసర సాయం కోరుతూ భారత కోస్ట్‌గార్డ్‌ను సంప్రదించారు.

ఆన్‌లైన్‌లో చిన్నారుల అసభ్య కంటెంట్.. 15 వేల నంబర్లు బ్లాక్

స్పందించిన ఐసీజీ వెంటనే ఐసీజీఎస్ విశ్వాస్థ్ అనే నౌకను ఘటనా స్థలానికి పంపించింది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ప్రత్యేక బృందం.. క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఆ నౌకలోకి ప్రవేశించింది. అధునాతన పరికరాలను ఉపయోగించి.. నీటిని తోడేయడంతోపాటు లీకేజీని అరికట్టింది. ఇతర నష్టనివారణ చర్యలూ తీసుకుంది. దీంతో ఆ నౌక మునిగిపోయే ప్రమాదం నుంచి బయటపడింది. ముందుజాగ్రత్త చర్యగా మరో రెండు నౌకలను, గగనతల నిఘా కోసం భువనేశ్వర్ నుంచి డోర్నియర్ విమానాన్ని కూడా ఐసీజీ రంగంలోకి దించింది.

అనంతరం పారాదీప్ పోర్ట్ అథారిటీకి చెందిన డాల్ఫిన్ అనే టగ్ బోట్.. ఆ నౌకను పారాదీప్ తీరానికి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంజిన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయి. తొలుత ఘటనాస్థలంలో స్వల్ప పామాయిల్ పొర కనిపించినప్పటికీ.. సోమవారం నాటికి పూర్తిగా తొలగిపోయినట్లు గుర్తించామని ఐజీసీ అధికారులు తెలిపారు.

# పొంగులేటి ఆస్తులపై విచారణ చేపట్టాలి.. ఈడీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్తులపై ఈడీ విచారణ చేపట్టాలంటూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. గతంలో ఈడీ సోదాలు చేసి కూడా ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఈడీ కార్యాలయం గేట్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. గేటు ముందే కూర్చొని నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.

# ఏలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలి

మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:



కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం ఉద్యానవన వ్యవసాయ శాఖ సమన్వయంతో జిల్లాలో కూరగాయల సాగుచేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు. పాలి హౌస్ ద్వారా కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతుఆధునిక సాగువిధానాలను యువ రైతులు ఆదర్శంగా నిలవాలి ముత్రాజ్ పల్లి లో ఉద్యాన పంటల క్షేత్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లాకలెక్టర్ప్రతిమాసింగ్ ఏలినోప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్ట( ్ప్రతిమాసిం( గైతులక సూచించారు. సోమవారం కౌడిపల్లి మండలం, ముత్రాజ్పల్లిగ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో చేపట్టినఎల్‌నినో ప్రభావాన్నిదృష్టిలో ఉంచుకుని సంప్రదాయ వరి సాగునువదిలి పాలీహౌసో ్లు20గుంటలలో కూరగాయలను సాగు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ముందుగా పాలీహౌస్లోకీరాదోసకాయ సాగు చేస్తున్న గ్రామానికి చెందిన రైతు కె. రవీందర్ కు చెందిన పాలీహౌస్ ను కలెక్టర్ సందర్శించారు. రైతుతో సాగుఖర్చు, దిగుబడి, మార్కెటింగ్మరియు వస్తున్న ఆదాయం గురించి కలెక్టర్అడిగి తెలుసుకున్నారు. పాలీహౌస్లో కూరగాయల సాగు విధానంపై రైతు రవీందర్ కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర పథకం2018-19కింద ఏర్పాటు చేసిన ఈపాలీహౌస్లోప్రస్తుతం యూరోపియన్ కీర దోసకాయ సాగు చేస్తున్నానని. 2000 చ.మీ పాలీహౌస్ లో 90రోజులలో 25 నుండి 30 టన్నుల దిగుబడి వస్తుందని,పంటకు రూ. 7-8 లక్షల వరకు నికర లాభం వస్తుందని రైతు తెలిపారు .రైతును కలెక్టర్ అభినందించి ఇలాంటి ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయిల్ పామ్ లో పరాగ చీవీజూ-ప్రా పథకం కింద సాగు చేస్తున్న ఆయిల్ పామ్తోటలో పరాగసంపర్క పురుగులను(ఎలిడోబియస్ కామెరూనికస్) స్వయంగా కలెక్టర్ విడుదల చేశారు. ఈ పురుగుల వలన ఆయిల్ పామ్ లో పరాగ సంపర్కం సమర్థవంతంగా జరిగి, గెల బరువు మరియు దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించి రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి అధిక ఆదాయం పొందాలన్నారు. వీ×ణ౧ పథకం కింద నిర్మించిన ఫామ్ పాండ్ (వ్యవసాయ కొలను) ను పరిశీలించారు. వేసవిలో ఉద్యాన పంటలకు రక్షక తడులు అందించడానికి ఈ కొలను ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి,దేవ్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారులు, లివ్ పామ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడుతెలియజేయాలిజాప్యం లేకుండా సమస్యలుపరిష్కరించాలి

మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్)మెదక్ ప్రతినిధి :



మెదక్ జిల్లా అదనపు ఎస్పీవిక్రాంత్‌కుమార్‌సింగ్ ఐపీఎస్ ప్రజావాణిలో అందేప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించినప్రజావాణిలో ప్రజలనుంచివినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడివారి సమస్యలను తెలుసుకున్నారు. భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థికమోసాలు, వేధింపులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా విచారణ పురోగతిని బాధితులకుఎప్పటికప్పుడ ుతెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతో పాటుసమస్యల పరిష్కారంలోపారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఓట్ల దొంగలను తరిమికొడదాం ములకలపల్లి రాములు పిలుపు

సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా





78 ఏళ్ల స్వతంత్ర భారతానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ఓట్ల దొంగలైన జ్ఞానేష్ కుమార్ మోడీ అమిత్ షా లను దేశం నుంచి తరిమివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపు నిచ్చారు సోమవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును అపహరించే దొంగలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రసాదించినట అన్ని హక్కులను వాటి స్వతంత్రను భంగం కలిగిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంట్లో తన మంది బలాన్ని ఉపయోగించుకొని చట్టాలను మార్చి తన మనువాద సిద్ధాంతాన్ని అనుకూలంగా రాజ్యాంగం ల్లో అనేక మార్పులు తెస్తున్నారని ఆయన విమర్శించారు వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం ఎలక్షన్ కమిషన్ నియమించే విషయంలో ప్రధానమంత్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపక్ష పార్టీ నాయకుడు కలిసి చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియమిస్తారని దానికి విరుద్ధంగా 2023లో రాజ్యాంగంలో మార్పులు తీసుకొచ్చి దాన్ని సవరించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తొలగించి కేంద్ర మంత్రిని కమిషన్ లో చేర్చుకోవటం రాజ్యాంగ విరుద్ధమైనది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి తప్పుడు పద్ధతుల్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు లందరూ ఖండించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు దేశంలో మోడీ మరోసారి గెలవడం కోసమే ఎలక్షన్ కమిషన్ను అడ్డం పెట్టుకొని ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు ప్రతిపక్ష పార్టీల ఓటర్ల పైన ముఖ్యంగా మైనారిటీల మీద దాడి జరుగుతుందని ఆయన అన్నారు ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉంటుందని కానీ ఆ ఓటును ఈరోజు తొలగించడం అన్యాయం అని అన్నారు చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ ని తొలగించేంతవరకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ సిపిఎం పట్టణ కార్యదర్శి ఏం. ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి మెదక్ జిల్లా ఖో-ఖో జట్టు ఎంపిక

**తూప్రాన్‌లో నిర్వహించిన సీనియర్ ఖో-ఖో క్రీడాకారుల ఎంపికల్లో చౌటకూరు క్రీడాకారులు ఎంపిక**

సెప్టెంబర్ 28 (సందేశం టైమ్స్ చౌటకూర్



తూప్రాన్‌లో నిర్వహించిన సీనియర్ ఖో-ఖో క్రీడాకారుల ఎంపికల్లో చౌటకూరుకు చెందిన పలువురు క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లా ఖో-ఖో జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. హరికిషన్, జనరల్ సెక్రటరీ బి. శ్రీకాంత్ గౌడ్, ట్రెజరర్ నాగ గౌడ్, జాయింట్ సెక్రటరీ త్రిశూల్, మధు, అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు కార్తీక్, అనిల్, తరుణ్ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు ఖో-ఖోలో ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపిక కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి చౌటకూరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గౌని విద్యాప్రసాద్ గారు కూడా క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు.రూ.5 వేల జరిమానా కుటుంబ కలహాలతో భర్త హత్య భార్య, ఆమె తండ్రికి జీవిత ఖైదు

మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి



నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అదనపు ఎస్పీ అభినందనలు మెదక్కుటుంబ కలహాల నేపథ్యంలో వెంకటేష్‌ను చిత్రహింసలకు గురిచేసిహత్య చేసినకేసులో నిందితులైన భార్య విజయ, ఆమె తండ్రి నర్సింలుకు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ ఐపీఎస్తెలిపారు. వివరాల్లోకి వెళ్తే. ఘనపూర్‌కు చెందిన దొడ్ల వెంకటేష్ (38) తన భార్య విజయ, ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసం ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ విషయాలపై భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. 01.09.2023నరాఖీపండుగ సందర్భంగా విజయ తండ్రి నర్సింలు, ఇతర బంధువులతో కలిసి వెంకటేష్ ఇంటికి వచ్చారు. అదే రోజు రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో వెంకటేష్‌ను కొబ్బరి తాళ్లు, చున్నీతో కట్టేసి దాడి చేశారు. అనంతరం అతడిపై వేడి నీళ్లు పోసి గదిలో ఉంచి తాళం వేశారు. ఈ విషయాన్ని విజయ ఫోన్ ద్వారా వెంకటేష్ తమ్ముడికితెలియజేయడంతో రామంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్ ఘనపూర్‌కు చేరుకుని గది తాళం పగలగొట్టి వెంకటేష్‌ను బయటకు తీసుకొచ్చాడు. అనంతరం తూప్రాన్ ఆస్పత్రికి తరలించగా, వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారుపరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూవెంకటేష్ మృతి చెందాడు. వెంకటేష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తూప్రాన్ ఎస్ఐ శివానందం కేసు నమోదు చేశారు. అప్పటి తూప్రాన్ సీఐ, దర్యాప్తు అధికారి శ్రీధర్ సమగ్ర దర్యాప్తు చేపట్టి కీలక సాక్ష్యాధారాలను సేకరించారు. కేసు విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు. ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజాగౌడ్, ఎస్ఐ గంగరాజు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితులు విజయ, నర్సింలుకు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి,పకడ్బందీగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టిన అధికారులు, సిబ్బందిని అదనపు ఎస్పీవిక్రాంత్‌కుమార్ సింగ్ ఐపీఎస్ అభినందించారు. నేరం చేసిన నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ విట్టల్, కానిస్టేబుల్ రవీందర్‌గౌడ్, సీడీఓనాగరాజు సహకరించినట్లు అదనపుఎస్పీతెలిపారు

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిది

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లాకలెక్ట( ్ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్కార్యాలయంలోని మెయిన్కాన్ఫరెన్స్హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో డి.ఆర్వో అంబ దాస్ రాజేశ్వర్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓపిడిశ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ప్రజలఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈసందర్భంగా(91) అర్జీలను కలెక్టర్స్వీకరించారు వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజాసమస్యలపై తగినచర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారుల కుసూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సందేశం టైమ్స్
29-09-2026

# జీవితమే ముద్దు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్

మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ ఎ విద్యార్థులకు నశా ముక్త్ యువ భారత్ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశ్యాలను తెలిపారు.దేశాన్ని మాదకద్రవ్యాల (డ్రగ్స్) రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉద్యమమే నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 ఆగస్టు 2న ప్రారంభించారు. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్య సాధనలో యువతను భాగస్వాములను చేయడం, వారిని వ్యసనాలకు దూరంగా ఉంచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. యువతలో మాదకద్రవ్యాలవినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపైఅవగాహన కల్పించడం,యువకులలోఆరోగ్యకరమైన జీవనశైలిలో మార్పులకైవారిలో సృజనాత్మకను డెవలప్చేయడం,క్రీడలు,సంస్కృతి



,ఆరోగ్యకరమైనఅలవాట్లను ప్రోత్సహించడం ఈప్రోగ్రాంయొక్కప్రధానఉద్దేశ్యం. కాబట్టియువకులుఆరోగ్యంగా వుండాలని,ఆరోగ్యవంతమైనవిద్యార్థులు సమాజానికి,దేశానికివరమని, యువకులలో నైతికవిలువలు పెరగాలని,క్రమశిక్షణఅభివృద్ధికినిచ్చెనమెట్టని, చదువేవిద్యార్థికిముఖ్య ఉద్దేశ్యంగా వుండాలని, చెడుఅలవాట్లకు,చెడు వ్యసనాలకు,చెడు స్నేహాలకుదూరంగా వుండాలని, తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని,తినీతినక, పస్తులుండి, అప్పులు చేసి చదివిస్తున్నారని,విద్యార్థులు మంచి క్రమశిక్షణతో వుండి వున్నత చదువులు



చదవాలని, డ్రగ్స్,మత్తు, మాదకద్రవ్యాలకుఅలవాటుపడవద్దని ,మంచిఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అలవాటుచేసుకోవాలని,ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే పూర్తిగా దానికి బానిసలై పోతారని, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా చాలా నష్టపోతారని, ప్రతి ఒక్కరు ఏదో ఒకటి సాధించడానికి పుట్టారని, విద్యార్థులు విలువైన జీవితాన్ని జీవించాలని, ఏది సాధించాలన్నా విద్యార్థుల యవ్వన దశే కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు.చివరగా విద్యార్థులతో డ్రగ్స్కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ (గ్రాశ్రీవసస్త్రవ) చేయించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై చింతకానిలో బీఆర్ఎస్ సమావేశం.

**26 గ్రామాల్లో అర్హులైన పట్టభద్రులతో ఫారం--18 దరఖాస్తులు చేయించాలని బాధ్యతలు.**

సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శెట్టి సురేష్ చింతకాని, సెప్టెంబర్ 28 (న్యూస్ ):

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు చింతకాని మండల కేంద్రంలో 26 గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండేందుకు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడిని గుర్తించి, ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించేలా గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా 2023 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తిచేసిన అర్హులైన పట్టభద్రులు ఫారం--18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు మాత్రమే కాకుండా, 2023 అర్హత తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసిన కొత్త పట్టభద్రులు కూడా తమ పేర్లను



పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని సమావేశంలో వివరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సాధారణ అసెంబ్లీ ఓటరు నమోదుకు భిన్నంగా ఉండటంతో అర్హులైన వారు ఈ ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు.చింతకాని మండల పరిధిలోని 26 గ్రామాల్లో అర్హులైన పట్టభద్రులను గ్రామాల వారీగా గుర్తించే బాధ్యతలను ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ముఖ్య నాయకులకు అప్పగించారు. గ్రామాల్లోని డిగ్రీ కళాశాలల నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఉద్యోగులు, ఇతర అర్హులైన పట్టభద్రులను గుర్తించి వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.అర్హులైన పట్టభద్రుల నుంచి అవసరమైన వివరాలు సేకరించి, ఫారం--18 దరఖాస్తు ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయించడంతో పాటు, దరఖాస్తు చేసిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో నమోదయ్యాయా లేదా అన్నది కూడా పరిశీలించాలని నాయకులు సూచించారు.



గ్రామస్థాయిలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఎన్నికల అధికారుల సూచనల మేరకు పరిష్కరించుకోవాలని తెలిపారు.ప్రతి అర్హుడికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించేందుకు గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. యువ పట్టభద్రులు, ఉద్యోగులు, విద్యావంతులు తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నాయకులు కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి, మండల ప్రధాన కార్యదర్శి బి, 26 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు, మహిళా విభాగం నాయకులు, రైతు విభాగం నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా

సంగారెడ్డి జిల్లా లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి



తావులేకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందగా, సంగారెడ్డి డివిజన్కు 12, నారాయణఖేడ్ డివిజన్కు 5, జహీరాబాద్ డివిజన్కు 5, కలెక్టరేట్కు 43 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ



గ్రిడ్, పోలీస్, సాంఘిక సంక్షేమం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పీసీబీ, ఎల్డీఎం, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# రుణాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధిని పెంచుకోవాలి

అందోల్, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:



అందోల్ మండలం పరిధిలోని నేరేడుగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు మండల సమాఖ్య సీఆర్పీలు, ట్రైనర్లు స్వప్న, వసంత మాట్లాడుతూ మహిళలు క్రమం తప్పకుండా పొదుపు చేస్తూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకోవడం, రుణాల ద్వారా ఆదాయం పెంచే జీవనోపాధి అవకాశాలను ఎంచుకోవడం వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాలు పేదరిక నిర్మూలనతో పాటు కుటుంబాల ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రతి మహిళ అందుబాటులో ఉన్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐబీ డీపీఎం జాన్ కెనడీ, ఐబీ ఏపీఎం శివకుమార్ హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలతో పాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అందోల్ మండల ఏపీఎం దేవేందర్, సీసీ మల్లేశం, వీఓఏలు అశోక్, సునీత, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:



నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ భవన్లో సోమవారం భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలను, ఆయన ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

# జిన్నారంలో కోటి 80 లక్షల రూపాయలతో 33 దుకాణాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు 29(సందేశం టైమ్స్ బి డేవిడ్)



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఒక కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33 దుకాణాల సముదాయాల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. నూతన దుకాణాల ద్వారా మున్సిపాలిటీకి ప్రతి నెల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో ప్రతి వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు. జిన్నారం మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సందేశం టైమ్స్

29-09-2026

# ఖరీఫ్ పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా**

సంగారెడ్డి జిల్లాలో వానాకాలం 2026--27 సీజన్‌లో పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పత్తి సేకరణ ప్రారంభమైన వెంటనే అన్ని అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులు తమకు సమీపంలోని మిల్లులకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా, సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. 2026--27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా నిర్ణయించబడిందని, రైతుల నుంచి ఎంఎస్‌పీపై పత్తి సేకరణలో సీసీఐ కీలకంగా వ్యవహరించనుందని తెలిపారు. ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు అధికారులను కేటాయించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన సాఫ్ట్‌వేర్, వెబ్ కెమెరాలు, వేలిముద్ర స్కానర్లు, సక్రమమైన ఇంటర్నెట్




సౌకర్యం, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని, మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లోని వే‌బ్రిడ్జిలను లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ధ్రువీకరించి తూకం ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, తూనిక యంత్రాల్లో ఎలాంటి తేడాలు లేకుండా లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రైతు దిగుబడి 40 క్వింటాళ్లలోపు ఉంటే ఏఈఓ, 40 క్వింటాళ్లకు మించి ఉంటే ఏఓ ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అంతర్‌జిల్లా మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే సెప్టెంబర్ 30లోగా ఖరారు చేసి సీసీఐకి పంపాలని ఆదేశించారు. జిల్లాలో సదాశివపేట, రైకోడ్, నారాయణఖేడ్, జోగిపేట, వట్పల్లి, జహీరాబాద్‌లలో ఆరు కాటన్ ఏఎంసీలు ఉన్నాయని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ తెలిపారు. గత సీజన్‌లో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు వివరించారు. పత్తి కొనుగోళ్లకు ముందే కాపాస్



కిసాన్ యాప్‌లో రైతుల నమోదు, స్లాట్ బుకింగ్, ఎంఎస్‌పీ, పత్తి నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, పత్తిని వదులుగా తీసుకురావడం తదితర అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి వివరాలతో పాటు రైతుల డేటాను సెప్టెంబర్ 30లోగా ఎన్ఐసీ ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేయాలని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదు, స్లాట్ బుకింగ్, కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలని, కౌలు రైతుల వివరాలను ఏఈఓలు, ఏఓలు క్రాప్ బుకింగ్ సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ZPHS ముస్లాపూర్‌లో ఘనంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ

**అల్లాదుర్గం మండల్ సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:**

ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులు, స్పీకర్, మంత్రులుగా వివిధ పాత్రలను పోషిస్తూ పార్లమెంటరీ విధానాలను అనుసరించి సభను నిర్వహించారు. రాష్ట్రపతిగా మధు శ్రీ, స్పీకర్‌గా పూజ శ్రీ, ప్రధానమంత్రిగా చందన, హోంమంత్రిగా ధనలక్ష్మి, విద్యాశాఖ మంత్రిగా కార్తీక్, ఐటీ మంత్రిగా వైష్ణవి, ఆర్థిక మంత్రిగా సాత్విక్, ప్రతిపక్ష నాయకులుగా నందిని, రిహానా, ప్రియా, రేహాన్ తమ పాత్రలను సమర్థవంతంగా పోషించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగం, ప్రశ్నోత్తరాల సమయం, విద్య, మహిళా సాధికారత, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక అంశాలు, మహిళా చట్టాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక




సమస్యలు తదితర అంశాలపై విద్యార్థులు చర్చించారు. మాక్ పార్లమెంట్ ద్వారా భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సంభాషణా నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో తమ పాత్రలను పోషించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కే. లక్ష్మణ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధుల వారోత్సవంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం





**మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:**

వృద్ధులవారోత్సవం సందర్భంగా ప్రణామ్ డే కేర్ సెంటర్, మెదక్లో HelpAge India NGO శ్యామ్ ఆధ్వర్యంలో వృద్ధులకు సైబర్నేరాలపైఅవగాహనకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ ఫోన్ కాల్స్, OTPyîÖkÍ\T, UPI మోసాలు,నకిలీ లింకులు,బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాలు తదితరఅంశాలపైఅవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులÅ£"OTP,ATM&î_{²ØsÁT¦PIN,బ్యాంకుఖాతావివరాలు,పాస్‌వర్డ్‌లు, UPI PIN వంటి గోప్యమైన సమాచారాన్నిఎట్టిపరిస్థితుల్లోనూవెల్లడించరాదని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా,తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ మరియు సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికిగురైనట్లయితేఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కుఫిర్యాదుచేయాలని అవగాహనకల్పించారు. డిజిటల్ చెల్లింపులు, మొబైల్ ఫోన్ వినియోగం మరియు సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించే విధానాలపైకూడావివరించారు. ఈ సందర్భంగా HelpAge India NGO ప్రతినిధులు వృద్ధులతో మమేకమై, వారి సందేహాలను నివృత్తి చేసి, సైబర్భద్రతకుసంబంధించిన పలుసూచనలుఅందించారు. వృద్ధులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే సమయంలో ఆలోచించి క్లిక్ చేయండి ు్రూ ఎవరికీ చెప్పవద్దు మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయండిఅనే సందేశాన్ని పాటించాలని సూచించారు.

# డీజేల దూకుడుకు బ్రేక్..

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**ఎస్ఐ నరేశ్‌కు బీఆర్ఎస్ నాయకుల అభినందనలు**

**సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శెట్టి సురేష్:సెప్టెంబర్ 29,**




గణేష్ నవరాత్రుల సందర్భంగా చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరగడానికి పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలను బీఆర్ఎస్ నాయకులు అభినందించారు. నిబంధనలకు అనుగుణంగా నిమజ్జనాలు నిర్వహించేలా డీజేల వినియోగంపై నియంత్రణ చర్యలు చేపట్టిన చింతకాని ఎస్ఐ జి. నరేశ్‌ను బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు కలిసి ఘనంగా సత్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారని నాయకులు తెలిపారు. అధిక శబ్దంతో కూడిన డీజేల వినియోగాన్ని నియంత్రించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం కలిగిందన్నారు. శాంతిభద్రతలు, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఎస్ఐ నరేశ్ తీసుకున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసుల సూచనలకు ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు సహకరించడం వల్ల నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేశ్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష మరియు ALIMCO వారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో CwSN (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు) ఐడెంటిఫికేషన్ అండ్ అసెస్‌మెంట్ క్యాంపులు నిర్వహించడం జరిగింది

25.09.2026 – శంకరంపేట (ఏ)
26.09.2026 – తూప్రాన్
28.09.2026 – భవిత సెంటర్, మెదక్

**మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:**



మెదక్‌లోని భవిత సెంటర్‌లో నిర్వహించిన క్యాంప్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి గౌరవ శ్రీ ఎస్. రాజు గారు మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలుకల్పిస్తోందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జఝాచీ పిల్లలకు ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించామని, అలాగే జఝాచీ గేమ్స్ కూడా నిర్వహించనున్నామని చెప్పారు. అదేవిధంగా, ఈ క్యాంప్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వివిధ రకాల సహాయకపరికరాలనుఅందించేందుకుచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని అర్హులైన పిల్లలు ఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలనిసూచించారు. ఈ క్యాంప్‌కు సుమారు 250 మంది హాజరయ్యారు. అలిమ్కో వారు ఏర్పాటు చేసిన వైద్యుల బృందం మరియు టెక్నీషియన్లు జఝాచీ పిల్లలను పరీక్షించి, వారికి అవసరమైన సహాయక పరికరాలను గుర్తించి సిఫారసు చేశారు. పిల్లల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా తయారుచేసేఈపరికరాలను సుమారు మూడు నెలల తర్వాతవిద్యార్థులకుఅందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీ కె. రాజు,జఔజ మెంబర్ శ్రీ ఉప్పలయ్య, మెదక్ వీజూ శ్రీ శంకర్,స్పెషల్‌ఎడ్యుకేషన్ టీచర్లు, ×జు౯ా లు , జఝాచీ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
29-09-2026

# ఏనుగుల సంచారంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి, కుంకీ ఏనుగులను రంగంలోకి దించి అడవిలోకి మళ్లించండి: అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం!

**సందేశం టైమ్స్(జాతీయ తెలుగు దినపత్రిక) తేదీ: 28 సెప్టెంబర్ 2026**

చిత్తూరు జిల్లా పడిపుట్లబైలు సమీపంలో సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును సురక్షితంగా అడవిలోకి మళ్లించేందుకు తక్షణమే పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు పడిపుట్లబైలు ఏనుగుల సంచారంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన, ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రప్పించి ఆపరేషన్ చేపట్టాలని, హనుమాన్ బృందాలతో పాటు పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులతో



సమన్వయం చేసుకుంటూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గత 15 రోజులుగా 11 ఏనుగుల ప్రధాన గుంపుతో పాటు మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో తిరుగుతూ వ్యవసాయ పంటలను ధ్వంసం చేయడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని, ప్రస్తుతం ఈ ఏనుగులు మంగళంపేట బీట్, చిత్తూరు వైపు కదులుతూ పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పుగా మారే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో మానవ--ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు భద్రతా చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందేలా చూడాలని, ప్రజల ప్రాణరక్షణ, పంటల పరిరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణను దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# మరవెల్లిలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వట్పల్లి సెప్టెంబర్ 28 సందేశం టైమ్స్ ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం పరిధిలోని మరవెల్లి గ్రామంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కా ర్డు ల ను సోమవారం ఘనంగా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పారదర్శకంగా, సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అధునాతన భద్రతా ప్రమాణాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. క్యూఆర్ కోడ్, ఆధార్ అనుసంధానంతో కూడిన ఈ కార్డుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీలో మరింత పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి. రాజు పటేల్, మరవెల్లి జీపీ సంగీత, మండల ఆర్ఐ, డీలర్ మన్నె ఉమారాణి, టీ. భూమన్న, ఉపసర్పంచ్ వి. భూమయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, యువజన కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వేరో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోమపొంగు శ్యామ్ సుందర్ ఏకగ్రీవ ఎన్నిక....

**సందేశం టైమ్స్ ఖమ్మం ఇన్చార్జ్ శెట్టి సురేష్:**

స్వేరో ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఖమ్మం ఫంక్షన్ హాల్ లో అత్యంత వేడుకగా, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది. స్వేరో వ్యవస్థాపకులు, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు, స్వేరో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య అధ్యక్షతన ఈ సమాయాత్త సమావేశం జరిగింది.?ఈ సమావేశంలో స్వేరో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతకాని మండలం, నాగులవంచ రైల్వే కాలనీ నివాసి సోమపొంగు శ్యామ్ సుందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్యామ్ సుందర్ గడిచిన సంవత్సరంలో స్వేరో మధిర నియోజకవర్గ పరిధిలో సమాజానికి, బహుజన విద్యార్థుల పురోగతికి ఎన్నో విశిష్ట సేవలు అందించడమే కాకుండా, గుంటూరు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వేరోస్ ఉన్న వివిధ విభాగాలలో కూడా బాధ్యతలు నిర్వహించి సంస్థ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఈ కీలకమైన జిల్లా స్థాయి బాధ్యతను అప్పగించారు.?

**"బహుజనుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం పోరాడుతాం" సోమపొంగు శ్యామ్ సుందర్...**

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోమపొంగు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ..?"నన్ను నమ్మి ఈ కీలక బాధ్యతను అప్పగించిన స్వేరో వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారికి, రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య గారికి మరియు జిల్లా నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. స్వేరో సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం. గతంలో మధిర నియోజకవర్గంలో మరియు సోషల్ మీడియా వేదికగా స్వేరో ఆశయాల వ్యాప్తికి ఏ విధంగానైతే కృషి చేశానో, అదే పట్టుదలతో ఇప్పుడు ఖమ్మం జిల్లావ్యాప్తంగా స్వేరో ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా శ్రమిస్తాను. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం



ఆత్మగౌరవం సామాజిక న్యాయం కోసం బహుజన వర్గాలను చైతన్యపరుస్తూ, జిల్లాలోని స్వేరోస్ లందర్నీ ఏకం చేసి సంస్థ బలోపేతానికి నిరంతరం అందుబాటులో ఉంటాను అని అన్నారు."ఈ కార్యక్రమంలో స్వేరో సంఘం ముఖ్య నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సోమపొంగు శ్యామ్ సుందర్‌కు స్వేరో ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో భారీ బంగారం స్మగ్లింగ్ రాకెట్ గుట్టురట్టు

**సందేశం టైమ్స్ (జాతీయ తెలుగు దినపత్రిక)**

**రూ.10 కోట్ల విలువైన గోల్డ్ స్వాధీనం, 11 మంది అరెస్ట్ న్యూఢిల్లీ,**

సెప్టెంబర్ 28: దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్జాతీయ బంగారం అక్రమ రవాణా ముఠా గుట్టును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఐ=×) అధికారులు విజయవంతంగా రట్టు చేశారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన అధికారులు, అక్రమంగా తరలిస్తున్న సుమారు 6.6 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, ఈ ముఠాకు చెందిన 11 మంది కీలక నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.10 కోట్లకు పైగా ఉంటుందని డీఆర్ఐ వర్గాలు వెల్లడించాయి. నిందితులను అదుపులోకి తీసుకుని లోతుగా విచారించగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి; గత తొమ్మిది నెలల కాలంలోనే వివిధ విదేశీ మార్గాల ద్వారా వీరు ఏకంగా 318 కిలోల బంగారాన్ని దేశంలోకి అక్రమంగా చేరవేసినట్లు విచారణలో గుర్తించారు. విమానాశ్రయాలు, ఇతర రవాణా వ్యవస్థల లొసుగులను ఆసరాగా చేసుకుని విదేశాల నుంచి పెద్ద ఎత్తున ఈ రాకెట్ సాగుతోందని, ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న సూత్రధారులు, హవాలా లింకులు మరియు దేశీయ కొనుగోలుదారులను గుర్తించేందుకు దర్యాప్తును మరింత ముమ్మరం చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

# ఖమ్మంలో కదం త్రొక్కిన వేలాది రైతుకూలీలు

**అరుణపతాకాల ఎర్ర సముద్రమైన ఖమ్మం ఖిల్లా**

**సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శెట్టి సురేష్:ఖమ్మం, సెప్టెంబర్ 28:**

ఏఐకేయంయస్ 4వజాతీయమహాసభల సందర్భంగా సోమవారం ఖమ్మం పురవీదులు ఎరుపు మయం అయ్యాయి.ఉభయతెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా, బీహార్, పంజాబ్, ఝార్ఖండ్,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన మహాసభలు ప్రతినిధులు, రైతుకూలీ లు ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మొదలై ఎర్రజెండాలు చేతబట్టి మయూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్, ఇల్లెందుక్రాస్ రోడ్ మీదుగా బహిరంగ సభాస్థలి యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల కు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది. ప్రదర్శన అగ్రభాగాన కొమ్ము కళాకారులు, గిరిజన కళాకారులు, బంజారా




కళాకారులు,డబ్బు,కోలాటం బృందాల కళాప్రదర్శనలు ఆకట్టు కానున్నాయి.ఈప్రదర్శనకు వివిధ రాష్ట్రాల జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు నాయకత్వం వహించారు.ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య,ప్రదానం కార్యదర్శి అశీస్ మిట్టాల్,వెస్టుబెంగాల్ సుజయ్ ఝ, ఒరిస్సా నేత బాలచందర్ షడంగి, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, పంజాబ్ నిర్ణయంతో సింగ్, తెలంగాణా నుండి



మండల వెంకన్న,వి.కోటేశ్వరరావు,బిక్షం,, దుర్గాప్రసాద్,గౌని ఐలయ్య,జెవిచలపతి రావు,బండారి ఐలయ్య ,ఆహ్వానసంఘం అద్యక్ష కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణుతదితరులు నాయకత్వం వహించారు.ప్రదర్శన ఆసాంతం పట్టణ ప్రజలను ఆకట్టుకొంది.ప్రదర్శన ముందు కళా బృందాల ప్రదర్శన పట్టణ ప్రజలు ఆసక్తికరం గా లకించారు.

# విద్యార్థులతో ఘనంగా మాక్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ నిర్వహణ

**వట్పల్లి, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:**






సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని పోతులగూడ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులతో మాక్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. దీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రలను పోషిస్తూ చట్టసభల నిర్వహణ తీరును ప్రదర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, చట్టసభల పనితీరు, చర్చలు, తీర్మానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, చట్టసభలపై అవగాహన పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
29

# తెలంగాణ పల్లెలకు భారీ నిధులు.. పంచాయతీ భవనాలు, మహిళా సంఘాల కేంద్రాలు, రోడ్లకు నిధులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్రంలో సొంత భవనాలు లేని 5,118 గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లను మంజూరు చేసిందని, ఇప్పటికే 3,269 పంచాయతీ భవనాల నిర్మాణ పనులు 70 శాతానికి పైగా పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా ఈ ఏడాదిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల కోసం భవనాలు నిర్మించేందుకు మరో రూ.800 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూవీ) విధానంలో రూ.3,382 కోట్ల వ్యయంతో 3,861 కిలోమీటర్ల మేర పక్కా రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో జరుగుతున్న నూవీ రోడ్ల పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి



చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు, మహిళా సంఘాలకు మౌలిక వసతులు, మెరుగైన గ్రామీణ రహదారుల ద్వారా పల్లెల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# అధికారుల సమిష్టికృషితోనే మెదక్ పర్యాటక అవార్డు కైవసం అదనపు కలెక్టర్ నగేష్‌ఆధ్వర్యంలో జిల్లా అధికారులు కలెక్టర్ కు ప్రత్యేక సన్మానం





**కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారుల సమిష్టి కృషితోనే మెదక్ టూరిజం అవార్డు కైవసం చేసుకోవడం జరిగిందని కలెక్టర్ ప్రతిమసింగ్‌అన్నారు**

మెదక్ సెప్టెంబర్ 29: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:

సోమవారంకలెక్టరేట్లో ప్రజావాణి అనంతరం రెండురోజులక్రితంహైదరాబాదులో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా మెదక్ టూరిజం అవార్డు అందుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్ కు జిల్లా అధికారులు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించి మెమొంటోబహకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల సమిష్టి కృషితోనే నేను ఈ అవార్డు పొందగలిగానని భవిష్యత్తులో టూరిజం అభివృద్ధిలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులు టూరిజంపై నిర్వహించిన వ్యాచరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలుబహుకరించారు. మెదక్ జిల్లాలోపర్యాటక రంగాన్ని ప్రథమ స్థానంలో ఉంచడానికి జిల్లా పాలన యంత్రాంగం తరపున విశేష కృషిచేస్తామనిఅధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్, టూరిజం అభివృద్ధి అధికారి జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ

**ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ అనర్హతతో త్వరలో ఉప ఎన్నిక!**



సందేశం టైమ్స్(జాతీయ తెలుగు దినపత్రిక)తేదీ: 28 సెప్టెంబర్

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది; ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు ప్రభుత్వం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుత ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కోర్టు అనర్హుడిగా ప్రకటించడంతో ఆయన శాసనసభ్యత్వానికి తెరపడింది. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఖైరతాబాద్ స్థానం ఖాళీగా ఉన్నట్లు గెజిట్ విడుదల చేయడంతో పాటు ఈ సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి త్వరలోనే ఉప ఎన్నిక నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోంది; ఈ ఆకస్మిక రాజకీయ పరిణామంతో నియోజకవర్గంలో ఎన్నికల సందడి మొదలవడమే కాకుండా ప్రధాన రాజకీయ పార్టీలు సైతం ఉప సమరానికి ఇప్పటినుంచే తమ వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నాయి.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం.. సర్పంచ్ నారగని రాంబాయి



**- నాగులవంచలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు**

**- గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, టీకాలపై అవగాహన**

సందేశం టైమ్స్ ప్రతినిధి చింతకానీ: సెప్టెంబర్ 29,చింతకాని :

చింతకాని మండలం నాగులవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ నారగాని రాంబాయి అధ్యక్షతన పోషకాహార మాసోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా సర్కిల్ సూపర్‌వైజర్ కె. సత్యవతి మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు సరైన పోషక విలువలున్న ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భం దాల్చినప్పటి నుంచి పిల్లలకు రెండేళ్లు వచ్చే వరకు (మొదటి 1000 రోజులు) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆకుకూరలు, పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ?సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. పల్లె దావాఖానా డాక్టర్ విష్ణుమాధవ్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు, గర్భిణులకు వేయించాల్సిన టీకాలు మరియు ఆహార నియమాల గురించి తెలిపారు. అనంతరం కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాశన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, సబ్‌సెంటర్ డాక్టర్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివో. సభ్యురాళ్లు, ఆయాలు, గ్రామ పెద్దలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# CBSE 'త్రిభాషా విధానం'పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు:

**ఆరో తరగతి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం మినహాయింపు ఇవ్వాలని స్పష్టీకరణ!**

సందేశం టైమ్స్ (జాతీయ తెలుగు దినపత్రిక)

న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జదీూజు) పరిధిలోని పాఠశాలల్లో అమలు చేస్తున్న త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆరో తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు వర్తించదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో, విద్యార్థులపై అనవసర ఒత్తిడి పడకుండా ఊరట కల్పిస్తూ ఆరో తరగతి వారికి ఈ విద్యా సంవత్సరానికి గానూ మినహాయింపు ఇవ్వాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఎస్ఈకి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది; ప్రభుత్వ నిర్ణయంతో గందరగోళంలో పడ్డ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తాజా న్యాయస్థాన ఆదేశాలు ఉపశమనం కలిగించగా, తదుపరి విద్యా ప్రణాళికల రూపకల్పనపై విద్యాశాఖ దృష్టి సారించింది.

# రూ. 2 వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ చార్జీలకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

సందేశం టైమ్స్((జాతీయ తెలుగు దినపత్రిక)




**స్టే ఇచ్చేందుకు నిరాకరణ, కేంద్రం, ఆర్బీఐ, ఎన్‌పీసీఐలకు నోటీసులు! న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలపై తీవ్ర చర్చకు దారితీసిన యూపీఐ (ఖూ×) మర్చంట్ డిస్కౌంట్ రేట్ చార్జీల విధింపుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వ్యాపారులకు చేసే రూ. 2 వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ చార్జీలను అక్టోబర్ 15 నుంచి వర్తింపజేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (గా×ూ) విచారించిన దేశ సర్వోన్నత న్యాయస్థానం, ప్రభుత్వ నిర్ణయం అమలుపై మధ్యంతర స్టే విధించలేమని తేల్చిచెప్పింది. అయితే ఈ నూతన చార్జీల విధానం వెనుక ఉన్న చట్టబద్ధమైన నిబంధనలు, పాలసీ విధివిధానాలను వివరిస్తూ నాలుగు వారాల్లోగా పూర్తి వివరాలతో కూడిన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (చీూజ×)లకు సుప్రీంకోర్టు కీలక నోటీసులు జారీ చేసింది; అక్టోబర్ 15 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానున్న నేపథ్యంలో రూ. 2 వేలలోపు లావాదేవీలు, వ్యక్తిగత లావాదేవీలపై ఎలాంటి భారం ఉండబోదని కేంద్రం పేర్కొన్నప్పటికీ, కోర్టు స్టే ఇవ్వకపోవడంతో వ్యాపార లావాదేవీల రుసుములపై ప్రస్తుతానికి కేంద్ర నిర్ణయానికే ఊరట లభించినట్లయింది.

# దశాబ్దాల ULC పెండింగ్ కేసుల పరిష్కారానికి

హైదరాబాద్, సెప్టెంబర్ 28: సందేశం టైమ్స్ ప్రతినిధి:

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖుజ) దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. +ూ 455, 456, 747, 92 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించింది. ఖుజ కేసుల పరిష్కారం కోసం వీవఎశీ చీశీ.48062 జారీ చేసినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అలాగే +ూ 118, +ూ 76 ప్రకారం 22–ూ జాబితాలో ఉన్నప్పటికీ అవసరమైన అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన 22–ూ భూ సమస్యలను కూడా ఒక్కొక్కటిగా ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత దరఖాస్తులకు నిబంధనల ప్రకారం పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.



# చలో సిరిసిల్ల.. సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధం..

**-కామారెడ్డి నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలి:**

**-కాంగ్రెస్ నాయకుల పిలుపు**

సందేశం టైమ్స్

చలో సిరిసిల్ల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు సర్వం సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు సోమవారం మాచారెడ్డి మండల కేంద్రంలోని షబ్బీర్ అలీ ఫంక్షన్ హాల్‌లో భారీ జన సమీకరణ సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ ఎంపీపీ నర్సింగరావు ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సిరిసిల్లలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలను సమీకరించి సభను విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు కోరారు.ఈ సమావేశంలో మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నౌసీ లాల్ నాయక్, మద్ది చంద్రకాంత్ రెడ్డి, భూమని బాలరాజ్, పండ్ల రాజు, ఐరేని సందీప్, గంప ప్రసాద్, రామ్మోహన్, రాజా గౌడ్, గణేష్ నాయక్, సంతోష్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అస్మత్, ఖదీర్, డేవిడ్, అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలను తరలించాలని సమావేశంలో నిర్ణయించారు.

# జిల్లాలో కొత్త బార్ మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఏ .శ్రీనివాస్ రెడ్డి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్డ ఎక్సైజ్ ఆఫీసర్**

సందేశం టైమ్స్

కొత్తగూడెం :జిల్లాలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అశ్వారావుపేట పరిధిలోని అశ్వారావుపేట మున్సిపాలిటీ నందు నూతన బార్ (01) ఏర్పాటు చేయటానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఆసక్తి గల దరఖాస్తుదారులు 21 సం.లు నిండిన ఎవరైనా క్రింది పేర్కొన్న పత్రాలతో పాటు దరఖాస్తును సమర్పించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పాల్గొనవచ్చు.అవసరమైన పత్రాలు(అ) నిర్దేశిత ఫార్మాట్ లో ఫారం-1 (ఎ) లో దరఖాస్తు.(అఅ) ప్రతి దరఖాస్తుకు తిరిగి చెల్లించబడని రుసుముగా రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)కోసం డీడీ/చలాన్(అఅఅ) మూడు (3) రంగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను అతికించాలి.(అఖ) ఆధార్ కార్డు యొక్క స్వీయ ధృవీకరించిన కాపీ (లేదా) పాన్ కార్డు యొక్క స్వీయ ధృవీకరించిన కాపీ.దరఖాస్తుల స్వీకరణ తేదీ: 28 సెప్టెంబర్ నుండి 12 అక్టోబర్ 2026 సాయంత్రం 05.00 గం.ల వరకు స్వీకరించబడును.దరఖాస్తు చేయాలనుకునే వారు, షెడ్యూల్ ప్రకారం చివరి తేదీ సమయానికి ముందుగా, స్వయంగా లేదా అధికృత వ్యక్తి ద్వారా సంబంధిత జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం లేదా సంబంధిత ప్రొహిబిషన్ డ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, ఖమ్మం లేదా ప్రొహిబిషన్ డ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం,హైదరాబాద్ నందు ఎక్కడైనా దరఖాస్తును సమర్పించవచ్చు. అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు దరఖాస్తును సమర్పించవచ్చు.బార్ యొక్క దరఖాస్తులను డ్రా పద్ధతిలో ది: 16



అక్టోబర్ 2026 ఉదయం 11.00 గం.లకు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒకరిని ఎంపిక చేయబడును.మీకు ఎటువంటి సమాచారం కావలసిన యెడల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అశ్వారావుపేట నందు సంప్రదించగలరని ఏ .శ్రీనివాస్ రెడ్డి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్డ ఎక్సైజ్ ఆఫీసర్

15

# రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి రేవంత్ రాథోడ్

సందేశం టైమ్స్

రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని రేవంత్ రాథోడ్ కోరారు. 2018లో గ్రామపంచాయతీల పునర్విభజన సమయంలో ఎలాంటి గ్రామసభ, ప్రజాభిప్రాయం,స్థానిక తీర్మానం లేకుండానే సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోచమ్మ తండా గ్రామపంచాయతీలో రెఖ్యా నాయక్ తండాను కలిపారని తెలిపారు.పరిపాలనా కేంద్రం దూరంగా ఉండటంతో తండా ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడం, అభివృద్ధి పనులు మంజూరు చేయించుకోవడం,మౌలిక సదుపాయాలు సాధించుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ పరిస్థితి వల్ల తండా అభివృద్ధి సంవత్సరాలుగా ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.2018 నుంచి రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని నిరంతరం పోరాడుతూ, అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు, రిప్రజెంటేషన్లు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని రేవంత్ రాథోడ్ తెలిపారు.అదేవిధంగా, ఆర్.టి.ఐ చట్టం ద్వారా అధికారిక సమాచారాన్ని సేకరించగా, రెఖ్యా నాయక్ తండాకు సంబంధించిన నిధులు 2018 తర్వాత కూడా వంజరపల్లి గ్రామపంచాయతీలో జమ/సర్దుబాటు అవుతున్నట్లు వివరాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.2018 తర్వాత రెఖ్యా నాయక్ తండా పోచమ్మ తండా గ్రామపంచాయతీలో ఉన్నప్పటికీ నిధుల లెక్కలు వంజరపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అంశంపై 2018 నుంచి ఇప్పటివరకు నిధులపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించి, తండాకు అర్హత కలిగిన నిధులను తండా అభివృద్ధికే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రెఖ్యా నాయక్ తండా ప్రజల సమస్యను కేవలం పరిపాలనా సమస్యగా కాకుండా దీర్ఘకాలంగా అభివృద్ధికి దూరమైన ఒక తండా ప్రజల హక్కులు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యగా ప్రభుత్వం పరిగణించాలని రేవంత్ రాథోడ్ కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి




రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు, 2018 నుంచి తండాకు సంబంధించిన నిధులపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యకు తగిన పరిష్కారం లభించని పక్షంలో,తదుపరి చట్టబద్ధమైన మార్గాల్లో సంబంధిత జాతీయ స్థాయి మానవ హక్కుల సంస్థలు, ముఖ్యంగా జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తానని రేవంత్ రాథోడ్ స్పష్టం చేశారు.

# సింగీతం గ్రామంలో సి యం ఆర్ యఫ్ చెక్కుల పంపిణీ

సందేశం టైమ్స్

ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ దామోదర రాజనరసింహ సార్ గారి ఆదేశాల మేరకు రఫీక్ మరియు తలారి మోహన్ లకు 72,500 రూపాయల విలువగల చెక్కులను అందజేయడం జరిగింది రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ రాయికోడ్ గ్రామ



మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్ శ్రీ వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మెన్ సతీష్ కులకర్ణి రాయికోడ్ మండల నాయకులు మొహమ్మద్ రఫీక్ మియా రాజు కురుమ రాజేందర్ పటేల్ సంగమేష్ వీరేశం రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు

# కంకర పోశారు మరిచారు అరిచేతుల్లో ప్రజల ప్రాణాలు.

సందేశం టైమ్స్



అందోల్ నియోజకవర్గం అందోల్ మండలం సంగుపేట నుండి ఇటిక్యాల వరకు రోడ్డు కంకర పోశారు మర్చిపోయారు. ఇటిక్యాల, ముది మాణిక్యం, పోతిరెడ్డిపల్లి, సంగుపేట్, గ్రామ ప్రజలు జోగిపేటకు రావాలంటే వాళ్ళ ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వస్తున్నారు. ఎందుకంటే కంకర పోశారు కాంట్రాక్టర్ మర్చిపోయారు. ఆ రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు తమ గ్రామాలకు వచ్చి వెళ్లేటప్పుడు చాలామంది కంకరలో రోడ్డులో పడిపోయారు. ఇంత జరిగిన కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాడో తెలియడం లేదు. పేరుకు మాత్రం రోడ్ అవుతుందని మాటలే కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలుసుకో లేక పోతున్నారు.. ఎలాగైనా తొందరగా రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు వారి ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఈ గ్రామాల గర్భిణీలు హాస్పిటల్ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా బాధపడుతున్నారని అంటున్నారు. ఈ గ్రామాలకు రోడ్డు శాంక్షన్ అయింది అని సంబరపడుతున్న చుట్టుపక్కల గ్రామాలు ఇప్పుడు మాత్రం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ కంకర పోసి నుండి చాలామంది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ఈ రోడ్డుపైన బోధ చాలా పడ్డాయి. ఎలాగైనా తొందర రోడ్డు పనులు పూర్తి చేయాలని చుట్టూ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# ప్రజావాణిలో 117 ఫిర్యాదులు స్వీకరణ..

**-ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

సందేశం టైమ్స్

కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు,



వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నందున ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజావాణికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వారి సమస్యలను సానుకూలంగా విని నిబంధనల పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్వో పాండు, సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరిశీలించిన రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

సందేశం టైమ్స్

దామెర మండలం కేంద్రంలో నిర్మిస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి



ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.డెయిరీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక, స్థల పరిస్థితులు, రహదారి సౌకర్యం తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించి,పలు సూచనలు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రైతులకు పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.